

సమావేశంలో మాట్లాడుతున్న కరుణేంద్ర జాస్తి, తదితరులు

# మధ్యంతర కేంద్ర బడ్జెట్ భేష్ : ఎఫ్ట్యాప్సీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2019-20 మధ్యంతర బడ్జెట్‌ను ఎఫ్ట్యాప్సీ స్వాగతించింది. శుక్రవారం ఎఫ్ట్యాప్సీలో కేంద్ర బడ్జెట్‌పై విశ్లేషణ, చర్చ జరిగింది. ఎఫ్ట్యాప్సీ సీనియర్ ఉపాధ్యక్షులు కరుణేంద్ర జాస్తి మాట్లాడుతూ.. రైతులకు లబ్ధి చేకూరేలా ప్రకటించిన సరికొత్త సంక్షేమ పథకం బాగుందన్నారు. రూ.5 లక్షలలోపు సంవత్సర ఆదాయం ఉన్నవారికి ఫుల్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వడం మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చినట్లుగా ఉందన్నారు. తెలంగాణ స్టేట్ ట్రేడర్స్ ఆఫ్ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాశ్ అమ్మనబోలు మాట్లాడుతూ.. టెక్స్‌టైల్ రంగానికి పెద్దగా ఒరిగేదేమీ లేదన్నారు. హరిగోవింద్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇది వరకు రూ. 250 కోట్లు టర్నోవర్ ఉన్న కంపెనీలకు 25 శాతం ఆదాయపు పన్ను పరిమితిని సడలించడంతో కొత్తగా పెట్టుబడులు పెట్టేవారికి ఊరటనిచ్చినట్లైందన్నారు. ఉపాధ్యక్షుడు రమాకాంత్ ఇనానీ, ఎఫ్ట్యాప్సీ కార్యవర్గ సభ్యులు ఎంసీ మెంబర్ హరిగోవింద్, భగవతీ దేవి బాల్డ్వా, సీఈఓ క్యాతి నర్వాణేలు మాట్లాడారు. ఎఫ్ట్యాప్సీ ప్రతినిధులు అనంతనారాయణ తదితరులు పాల్గొన్నారు.